హేమలత ప్రేమకథ

శ్రీ కె. యస్. వి. నరసింహం

''కబుర్లకేం — ఎన్నయినా చెబుతావు కాని, తీరా ఒక మూడనక్కనివాడూ, మంచి తనంతో మనమ్ము దోచుకోగలవాడూ అయిన యువ్వనవంతుడు నీ దగ్గరికొచ్చి 'నిన్ను నేను ప్రేమిస్తున్నాను — అంటే, కాదనగల ధైర్యం నీకు మాత్రం ఉంటుందేమిటే?'' అంది సుబ్బలక్ష్మి.

ఆమె ఆమాట అనగానే హేమలత వెక్కిరింపుగా మూతి ముప్పైమూడు వంకర్లు తిప్పింది.

1

''ఇదుగో నిర్మలా — నిన్ను వెంకట్రావ్ ప్రేమిస్తున్నాడట'', అంది ఒకమ్మాయి, అప్పుడే రీడింగ్ రూములోకొస్తూ.

''ఏ వెంకట్రావు? , అంది నిర్మలనే రెండు జడలమ్మాయి, తిరగేస్తున్న 'ఫిలిమ్ ఫేర్' లోంచి తలెత్తుతూ.

''హిస్టరీ వెంకట్రావు. '', అంది, ఆ కబురు తీసుకొచ్చి నమ్మాయి

''ఆ ... సీ. వెంకట్రావా! ... , అంది నిర్మల, ఫిలిమ్‌ఫేర్ ప్రక్కన పారేసి, తొందర తొందరగా నడిచిపోతూ

అంత తొందరగా వెళ్లిపోయిన రెండు జడల నిర్మలను చూస్తూ, ఆ ప్రక్కనే ఉన్న నీలి చీర అమ్మాయి, కబురు తీసుకొచ్చిన అమ్మాయితోఅంది — ''ఈ నిర్మలకు ఎంతమంది వెంకట్రావులు తెలుసునేమిటే .. 'ఏ వెంకట్రావు?' — అనడుగుతోంది? ...''

''నాకు తెలిసి, నిర్మలకు వెంకట్రావనే పేరుతో ముగ్గురు బోయ్ ఫ్రెండ్సున్నారు. ఒకరేమో ఇంగ్లీష్ లిటరేచర్ ... ఒకరు సైకాలజీ .. మూడో అతను — ఇప్పు డొచ్చిన హీరో —''

''హీరో ఏమిటి?''

''సరదా కన్నానే — నిర్మలకు చాలామంది బోయ్ ఫ్రెండ్సున్నారు'' —

''అక్కు —''

''ఎవరిది లక్కు — నిర్మలదా? ఆ పైవాళ్లదా?''

''అది మాత్రం ఎన్నదక్కు—''

''అది మాత్రం — ఏమిటే పిచ్చిదానా? అందులో ఏముంది? ఆడపిల్లలూ మగపిల్లలూ స్నేహంగా ఉండకూడదేం?''

''ధారాళంగా —''

''అలాగే నిర్మల స్నేహమన్నా . ''

''నిర్మల స్నేహం — నిర్మల స్నేహం ... రైటో రైటో'', అంటూ నీలిచీరమ్మాయి కిలకిలా నవ్వింది.

ఈ సంభాషణంతా వింటూన్న సుబ్బలక్ష్మి హేమలతను మోచేత్తో పొడిచింది. ''విన్నావా'' అంది.

తిరగేస్తూన్న పత్రిక బల్లమీద పారేసి, ''విన్నానే'', అంది హేమలత ''అయినా నిర్మలకు ఆదేంపరదావే సుబ్బలక్ష్మీ? .. '', అంది మళ్లీ.

సుబ్బలక్ష్మి నవ్వింది. ''మంచిదేగా'', అంది.

హేమలత నుదురు చిట్లించింది, ''ఏం మంచిది. ఇలా స్నేహంగా ఉంటూనే ఉంటారు గాని, అంతతో ఉన్నట్టుండి ఒక సాయంత్రం 'నిన్ను నేను ప్రేమిస్తున్నాను'' — అంటారు

సుబ్బలక్ష్మి మళ్లీ నవ్వింది. ''అసలీ, మంచిదేగా'', అంది.

హేమలతకు ఒళ్లు మండుకొచ్చింది. ''ఏమిటే — మాటి మాటికీ 'మంచిదేగా — మంచిదేగా అంటావు అంటూ కుర్చీలోంచి లేచి, రీడింగ్‌రూమ్ వెలుపలికి నడిచింది ''ఏంటో నాకు మాట లేనిటే .. నీ నోరుమూసుకు వెళ్దాన్నా ..'', అంది వెక్కిరిస్తూ తిరిగి చూడకుండా.

''నేనూ వస్తున్నా —'', అంటూ సుబ్బలక్ష్మి కూడా వెంటపడింది

ఇద్దరూ వరండాలో కొచ్చారు

సాయంత్రం — హాస్టల్ బ్లాక్ అంతా చాలా హుషారుగా ఉంది అమ్మాయిలు లొకొక్కరికి మేకప్పులు చేసుకుని, జాకెట్టులు కుడుతున్నారు

చదువుల సరస్వతులు కొందరు మాత్రం— ''మనుష్యుల్ని నిలువునా చంపినా పాపంలేదు గాక, సంయోగం ఒక్క క్షణమైనా పుస్తకవియోగం భరించలేము'' — అంటూ పుస్తకాల్లో తలమునకలై అనంత సీరియస్‌గా చదివేస్తున్నారు

ఆరోజు శుక్రవారం. అంటే, హాస్టల్ అమ్మాయిలకు సినిమా డేగానే

వారానికి రెండు రోజులు సినిమా డేగా — ఇంకోదినం — మంగళవారం

అమ్మాయిలతో పనుండి కల్పించుకునవి పనులే అయినా మాట్లాడ దలచుకునవి అబ్బాయిలు సినిమాకి బస్‌లో కొచ్చి, అక్కడికి తమకి కావలసిన వాళ్లని పిలిపించుకోవచ్చు ననుకూటా!

సినిమా వచ్చిన థియేటర్ దగ్గరుండే సందడి మరో రకం కొత్తసినిమాకు చదువుకునే ఆడపిల్లలు వస్తే, ఆ గోల అదో రకం.

ఆరోజు యూనివర్సిటీ కాలేజీ అమ్మాయిలు చాలామంది ఆ కొత్తసినిమాకు వస్తున్నారని, చాలామంది మగ స్టూడెంట్సుకి కూడా తెలుసునులా ఉంది, హాలు హాలంతా కిటకిటలాడి పోతోంది.

వారచూపులుచూస్తూ, సిగ్గులు పడేస్తూ, సింగారాలు చెదిరిపోనుకుంటూ, అటు అమ్మాయిలు

కాలర్లూ, క్రావులూ సవరించుకుంటూ నడకల్లో ప్రసిద్ధ సినీ హీరోల పోకడలు కాపీ కొడుతూ, మధ్యమధ్య జోకులు కేక ల్లు వంచుకుంటూ ఇటు అబ్బాయిలు.

''ఏమిటేబాబూ — ఈ గోల'' అన వాణ్ణిగ్గా వినుక్కోంటోన్న హేమనుచూసి నవ్వగా నవ్వింది సుబ్బలక్ష్మి

''నీ తల్లో గులాబీ కొంచెం సరీగ్గా లేదే'', అంటూ స్నేహితురాలి కొప్పులోని పువ్వు వాలుగా ఉండేలా అమర్చింది సుబ్బలక్ష్మి.

''ఆ .. ఇప్పుడు బాగుంది .'' అంది.

''అదెలాగుంటే ఇప్పుడు నీకేం ?'' అంది హేమలత నుదురు చిట్లించి

''అలా నుదురు చిట్లించకమ్మాయ్ — అవతల చూసేవాళ్ల మనస్సులో ఏ ధనుర్భంగం జరుగుతుందో నీకు తెలీదు —''

''ఏమిటి నువ్వనేది ?''

''వా బుల్లి హేమా — నువ్వనలే చక్కనిదానివి — ఈ దినం గులాబీరంగు తీర కట్టుకున్నావు, తలలో గులాబీపువ్వు పెట్టుకున్నావు అనలే నీవి వారెజేసే కళ్లు, దానికి తగ్గట్టు కాటుక కూడా పెట్టుకున్నావు — ఆడదాన్నయిన నాకే నిన్ను చూస్తుంటే ఆనందం ఆకాశంలోకిఎగరేసుకుపోనా అనిపిస్తుంది — ఇక మగవాళ్లకి —''

''నాన్సెన్స్ — ఏమిటే ఆ మాటలు ?''

''ఉత్తుత్తి మాటలు కావు ... అదుగో అటుచూడు, ఆకుండ్రిపక్క వరుసలో ఆఖరున కూర్చున్న పెర్లిన్‌షర్ట్ యువరాజు నీ వైపే చూస్తున్నాడో .'' అంది సుబ్బలక్ష్మి.

'ఏమిటీ ?!'' అంటూ చప్పున అటు తిరగబోయింది హేమలత

''ఉష్'' అంటూ వారించింది సుబ్బలక్ష్మి. ''అంత వెంటనే అతణ్ణి చూస్తావేమిటే పిచ్చి పిల్లా — ఆ గుంపులో అత వెక్కడున్నాడో వెదుక్కుంటూ — నువ్వు పట్టుకున వాలోపై పోతావు ... నీ తలకాయ ఇలాగే ఉండనిచ్చి, కళ్లుమాత్రం తిప్పి, అటుచూడు —అదిగో— ఆ రెండో వరస — అదే — చివర్న ఉన్నాడు మాడు — ఆ — అతడే'' అంటూ అనవాలు చెప్పింది సుబ్బలక్ష్మి.

''చూశానా — పీకేస్ ఎలా చూశున్నాడో'' అంది.

అతణ్ణి చూసి, చప్పున తల ఇటు తిప్పుకుంది హేమలత. ''ఏవరే అతనూ ?...'' అంది కోపంగా.

''ఏమైనా నా కేం తెలుసు ? వెళ్లి అడిగి కానా ? అదుగో— ఎందుకో నవ్వుతున్నాడు— అతను విన్న చూడటం నువ్వు చూశావని కాబోలు'' అంది సుబ్బలక్ష్మి.

ఇంతకుముందుచూసినట్లే అతడికేసి జాగ్రత్తగా చూసి చూడనట్టు చూసింది హేమ.

అవును, అతను నవ్వుతున్నాడు.

''ఛీ! ఈ మగవాళ్లకు ఇదేం తెగులబా?'' అంది హేమ, జడ వూగినదేలా తల ఇటుతిప్పుకుంటూ.

''బ్రహ్మకైన పుట్టు రిమ్మతెగులు— అన్నారు, బహుశా ఆలాంటితెగులేనేమో!...'' అంది సుబ్బలక్ష్మి

''ఛ! ఛ! జోత్స్నగా మర్యాదా మప్పితల తేలీదు ... ఎప్పుడూ చదువుకునే ఆడపిల్లల్నే చూడని కంట్రీబూట్స్‌లాగ — ఏమిటా చూడటం ? అంది హేమ.

వాళ్ల వెనుకవరుసలో కూర్చున్న అబ్బాయిలు చాలాసేపట్నుంచి ఒకేగోల చేస్తున్నారు. ఏవేవో కామెంట్లు విసురుతున్నారు.

''అహా చిట్టెమ్మా — చిన్నమా
మూడవమ్మా నమ్మా
ఔనన్నా కాదన్నా
పీడనమ్మా నిన్ను
హోహో జేబీ —
వడిచే గులాబీ—''

''గులాబీ — గులాబీ'' అంటూ ఆరిగిపోయిన రికార్డులా వికృతంగా పాడుతున్నాడొకడు

చాలాసేపటివరకూ ఆ 'గులాబీ'కి నందలోచిత తాత్పర్య మేమిటో బోధపడలేదు హేమలతకు బోధపడ్డాక ఆమె ఉలిక్కిపడింది. సీట్లోంచి చప్పున లేవబోయింది. అంతలో సుబ్బలక్ష్మి అడ్డుకుంది —''అదిగో—సినిమా బిగినాతోంది'' అంటూ.

ఇటు తిరిగి కూచుంది హేమ.

తెరమీద సినిమా ప్రారంభమైంది.

అదేక్షణంలో ఆమె మనస్సుతెరమీద మలో సినిమా ప్రారంభమైంది.

ఆమె కళ్లుతెరచి చూస్తోంది — వెండితెర మీదికి హీరో అప్పుడే వచ్చేశాడు చుట్టూ ఆడ మగ కలిసిన పెద్ద బృందం ఉంది. ఆ అంతమందిలోనూ, తెల్లగా, పొందుగా మెరిసిపోతూ, చుక్కల మధ్యనచంద్రుడిలా వెలుగుతున్నాడు హీరో.

వెండితెరమీదే కాదు, హేమ గుండెతెరమీద కూడా సినిమా ప్రారంభమైనట్లు హేమకు చాలాసేపటివరకూ తెలియదు.

తెలిశాక ఆమె ఆశ్చర్యపోయింది.

వెండితెరమీద ఉన్నట్లే గుండెతెరమీద ఒక నాయకుడు !

నిదానించి చూసింది హేమ —
ఎవ రా నాయకుడు ?
ఉలిక్కిపడింది హేమ.
ఎవరు ? ఎవరు ? ఎవరు ?
నిమిషంక్రితం సుబ్బలక్ష్మి చూపించగా తలు చూసినవాడు —
తను చూస్తుండగా తన్ను చూసినవాడు—
చూశాక నవ్వినవాడు —
వాడు — వాడే — అతడే—
పెర్లిన్‌షర్ట్ బ్బాయి
వెండితెరమీద సినిమానుచూసే హేమకళ్లు చూస్తూనే ఉన్నాయి కాని, ఆసినిమా అంతా మనస్సులో వెళ్లడంలేదు

బుర్రలో వేరే ప్రాజెక్టరు ఎనిచేస్తోంది. రీలు తిరుగుతోంది

మనస్సులో వేరే బొమ్మ కదులుతోంది.

బొమ్మ — ఆ బొమ్మ — అతడి బొమ్మ

హేమ చూచినవేపు చూసి, ఓ అంతేనా వోయ్ — రిక్షా పోనీవోయ్ '' అంది సుబ్బలక్ష్మి, ఇంకా ఏమిటో అనుకున్నాడు రిక్షా ఆపి నవ్వు నీ నవ్వు నీ తెయ్యా లనుకున్నాడు ?''

''దిగి వాలుగు పిరాటేస్తాను —''

''అతను మరోవాలు గేస్తే — ''

''ఏమి టేసేది ? వాపి తెయ్యాదుకు వుపాడు ?''

అతను తెయ్యి పూపేప్పుడు నువ్వెందు కతనికేసి చూశావు ?''

ఏం తెప్పాలో తోచలేదు హేమకు ఛీ ! ఛీ అన లిలా సినిమాకు రావడమే పొరబాటు — ఈ రోజు వచ్చినా వేనింకో సినిమా చూడను

''ఎవడో పాకిరీవాడు ఏదో అన్నాడని నువ్విలా పట్టుబడితే ఎలా ? అన లింతకీ అతను నిన్నేం చేశాడని ?''

నీకు తెలీదు — మ వ్వూరుకో''

''సరేలే —''

మరో రెండు రోజులతర్వాత హేమలత పేర కాలేజీ ఎడ్రెస్‌కు ఒక ఉత్తరం వచ్చింది ఏ స్టేహితురలో రాసి ఉంటుందని ఉత్తరాన్ని యాథాలాపం హాస్టల్‌కు తెప్పుకుని, మధ్యాహ్నం కుదురు చించి చూసిన హేమలత ఆశ్చర్యపోయింది !

ఆ ఉత్తరంలోని వ్రాత తనకు ఇంతకుముందెన్నడు పరిచితమైంది కాదు.

సందెపొద్దు వచ్చి కవరుమీద ఎడ్రస్ చూసింది అప్పుడు ఆ ఉత్తరం తనదే —

ఉత్తరం వెంట కళ్లను పరుగెత్తించిన హేమకు గదిగదంతా గిర్రుగిర్రున తిరిగినట్టయిపోయింది

క్షణంసేపు ఆమెతల దిమ్ముగా అయిపోయింది

''కుమారి హేమలతగారికి —

ఉత్తరం చూసి ఆశ్చర్యపోతున్నారుకదూ? వాకూ ఆశ్చర్యంగానేఉంది, ఇలామీకో ఉత్తరం రాయవలసి రావటం.

నే నెవరో మీకు తెలియదు. కొన్నిదినాల క్రితం వరకూ మీ రెవరో కూడా వాకు తెలియదు. మొన్న సినిమాలో మిమ్మల్ని చూసి నప్పట్నుంచి మీ రూపం వా కళ్లల్లో కదులుతోంది

నేను ఆరడుగుల ఎత్తుంటాను. తెల్లగా ఉంటాను నేను ఆకర్షణీయంగా ఉంటానని వా మిత్రులు అంటున్నారు.

వాకు మీతో స్నేహం చెయ్యాలని ఉంది. నన్ను చూశాక మీకూ వాతో స్నేహం చెయ్యా లనిపిస్తే మనం మంచి స్నేహితులుగా ఉండవచ్చు

నేను ఎమ్మెస్సీ ఫైనల్ చదువుతున్నాను (ఫిజిక్స్)

మీరు నన్ను కలుసుకోవా లనుంటే ఈ శుక్రవారం సాయంత్రం ఐదురువ్వర గంటలకు హాస్టల్ కాంతిలో ఏ. కే. కి రావచ్చు అక్కడ నేను మీకోసం వెయిట్ చేస్తుంటాను. మీరుపస్తారని వాకు తెలుసు. తప్పకుండా రండి

ఇట్లు
మీ ఫ్రెండ్
ఆనందరావు.''

చేతిలో ఉత్తరం పట్టుకుని ప్రిన్సిపాల్‌గారి గదిదగ్గరకు వచ్చింది హేమలత.

''లోపలికి రావచ్చా మమ్మా'' అన్నాడు వ్యూగ.

''ప్రిన్సిపాల్‌గారితో మాట్లాడాలి'' అంది హేమ.

'యూనివర్శిటీ ఆఫీసర్లతో మా వాడు తుండారమ్మా — ఇంకో పావుగంట ఆవుతుంది'' అంటూ విజిటర్స్‌రూం చూపించాడు ''అందాకా అక్కడెల్లి కూచోండమ్మా'' అన్నాడు.

వెచి జూచుంది హేమ.

వేతిలోన్న ఆనందరావు ఉత్తరంకేసి చూసింది

ఉత్తరం సంగతి తనకు తప్ప ఇంకెవ్వరికీ తెలియదు నిన్న సాయంత్రం తమా సుబ్బలక్ష్మి మామూలుగానే కబుర్లాడుకున్నారు కాని అప్పుడు ఆమెకైనా ఈ విషయం చెప్పలేదు. చెబుదామని వాలుక చివరిదాకా వచ్చిందిగాని అత ప్రయత్నం మీద నిగ్రహించుకుంది.

తెల్లేబి సుబ్బలక్ష్మి ఏమని ఉండేది ?

''కంగ్రాచ్యులేషన్సు పే చెప్పలేదూ — ఏళా-టి అందాల బొమ్మకు ఒక ప్రియుడే దొరకక్క పోతాడాని?'' అని అల్లరి చేసి ఉండేది. ఇంకా మాట్లాడితే ''హేమలతాఆనందరావు అని పేరు కూడా కలిసేసి ఉండదేమో

తాబు సంగతి సుబ్బలక్ష్మికి తెలియడం తనకు ఇష్టంలేకపోయింది.

ఉత్తరం ప్రిన్సిపాల్‌కు చూపించి, ప్రిన్సిపాల్ చేత ఆ ఆనందరావుకు టి పీ ఇప్పించి ఇంటికి పంపేసి, లేదా కనీసం వారం రోజులు అలక్ష్య కాలేజీనుండి సస్పెండ్ చేయించి — ఆ సంగతి క్లాలేజీ నోటీస్ బోర్డులోనూ, క్లాసు క్లాసుకీ కూడానూ సర్క్యులర్ రూపంలో వచ్చి— అప్పుడు సుబ్బలక్ష్మికి కూడా తన ప్రతాపం ఏమిటో తెలియజెయ్యా లనుకుంటే.

హేమ జాబుని అలానే చేతుల్లో పట్టుకుని కూచుంది

ఆనందరావు—
జాబుల్
జాబు రాస్తాడూ ? —
తన సంగతి అతనికి ఏమి తెలీనట్టుంది—
తెల్లగా నాజూగ్గాఉన్న అమ్మాయి తేలిగ్గా బుట్టలో పడతుం దనుకున్నాడు —పూల్—

తను తలుచుకుంటే ఏమైనా చెయ్యగలుగుతుందని తెలీదు కాబోలు —

''అమ్మాయిగారూ — అయ్యగారు ఖాళీ గున్నారండీ . ఇదుగో ఇంటర్వ్యూ స్లిప్పు — రాసివ్వండి — చిన్న కాగితం అందించాడు వ్యూగ.

అందుకుని రాస్తోంది హేమ.

పేరు : సి. హేమలత.

క్లాసు : ఎం ఏ — ప్రీవియస్

వర్సస్ ఆవు ఇంటర్వ్యూ :

ఆగిపోయింది హేమ.

ఏమని రాయాలి ?

''కంప్లైంట్ — అని రాయాలా ?

ఏమని కంప్లైంటు ?

హేమలతకు ఎందుకో సిగ్గనిపించింది.

చాలా చిన్నతన మనిపించింది.

చేతగాని చిన్నపిల్లలు స్కూల్ మాస్టారికి పిర్యాదు చేసినట్టు, తనూ చెయ్యడమేం ?

ఊహూ — చెయ్యకూడదు —

కాకి చెయ్యకూడదు —

మరి ?

ఉత్తరం తనకు అందనట్టుగానమ్మున ఉండిపోతే ??

అవమానం —

తను వోడిపోయినట్టు —

మరెలా ? ఎలా? ఎలా ?

హేమ బుర్రలో తళుక్కున మెరుపు మెరిసింది.

అవును

అంతే

అ అంతే చెయ్యాలి —

పూలని — ఆ పూలని —

అలాగే అవమానం తాలి —

చిప్పున లేచింది హేమ.

వ్యూగ్ నోరు వెళ్లబెట్టుకుని చూస్తున్నాడు తొందర తొందరగా విజిటర్స్‌రూం దాటి నరంతరానెంట నినసాగి నడుచుకుంటూ వచ్చేసింది హేమ.

శుక్రవారం

సాయంత్రం అయిదున్నర:

వినుగ్గా వాణి చూసుకుంది హేమలత.

ఎంబ్రాయిడర్డ్ గదిలో జనం అంతగా లేరు కాని, అందులో ఇంతసేపట్నుంచి చూస్తున్నా, ఆ పెర్లిన్‌షర్ట్బాబు యెవరో తెలిసేలాగ డం లేదు

చివర టేబులు వద్ద ఒక తెల్లటి యువకుడు కూచుని ఉన్నాడుగాని, అతను ఆనందరావులా ఎందుకో అనిపించలేదు హేమలతకు.

ఆనందరావు ఒట్టి జాలాయి వెధవ —
ఇంత క్లీన్‌గా, తెల్లటి తెల్లబట్టల్లో, ఇంత హుందాగా కూచుంటాడేం,
అనుకుంది

మంగళ్కు నిముషం గడిచేకల్లా తన అంచనా తప్పని తెలుసుకుంది హేమ

ఆ మూలన కూచున్న తెల్లబట్టల యువకుడు వాణి చూసుకుంటూ తన సీట్లోంచి లేచాడు హేమ కూర్చున్న చోటికి వచ్చాడు. ఎదురుగా ఉన్న సీట్లో కూచున్నాడు.

''ఎక్స్‌క్యూజుమి — మిస్ హేమలతా , మీరువస్తు క్షమించాలి —

విన్నెరపోయింది హేమలత — ''మీరు ... మీరు .. అంది.

ఆవతలి వ్యక్తి నవ్వుగా నవ్వాడు. ''నేనే ఆనందరావుని — మీరు వస్తారనే అనుకుంటున్నానుగాని, ఎందుకో రాలేదేమో నని భయపడుతూ ఉన్నాను కాని మీరు వస్తున్నక్షమించాలి మిస్ హేమలతా — అలా మీకు ఉత్తరం రాసినందుకు సిన్సియర్‌గా క్షమాపణ చెప్పుకుంటున్నాను ఏం చెయ్యమంటారు చెప్పండి. నన్ను మీకు పరిచయం చేసుకోవాలంటే అంత కన్నా మార్గం కనిపించలేదు —''

వెంటనే ఆతని నోరు చెప్పాలో పాలుపోలేదే హేమకు

''ముందు నన్ను క్షమించా నమండి అంటున్నాడు ఆతను.

ఆతను అలా మాట్లాడతాడని అనుకోలేదామె

తనని పూల్ చెయ్యడానికి ఇదో ఎత్తు అంతా వుంటుంది అనుకుంది హేమ.

''మిస్టర్ —'' అంది —

''ఆనందరావు అని అందించా డతను.

''మిస్టర్ ఆనందరావ్ ! పరిచయం లేని ఆడ పిల్లలకు అంత స్వతంత్రంగా ఉత్తరంరాసి, ఇప్పుడుక్షమించమని అడగడంలోని మీ ఉద్దేశ్యం నేమిటో అర్థం కావడం లేదు. అసలు మీకు నే నేమవుతాను ? ఉత్తరం ఎందుకు జాబులు ? నిన్న సాయంత్రం ఈ ఉత్తరం తీసుకుని రిపోర్ట్ ఇద్దామని ప్రిన్సిపాల్‌గారి దగ్గరకు వెళ్లాను. మీ ఆధ్యక్షం బాగుండి ప్రిన్సిపాల్‌గా కర్తవ్యం నాకు వెంటనే ఇంటర్వ్యూ లివ్వలేదు. రిపోర్ట్ చేసే ఉద్దేశ్యాన్ని తాత్కాలికంగా వాయిదావేసి, నేను వచ్చేశాను. అప్పుడు నేనేగనుక రిపోర్ట్ ఇచ్చుంటే మీ పరిస్థితి ఏమై ఉండేది? వూహించుకోండి ...

నిజాని కసలు హేమలత ఇంకా తీవ్రంగా మాట్లాడా లనుకుంది. అక్కడికి అరవడమే చాలా తీవ్రమైన ఉద్దేశ్యంతో వచ్చింది. ఆతని మూస్తూనే ఆనందరావు ఆనబడే ఆతను వెకిలిగా ప్రవర్తిస్తూ తనని పలకరిస్తాడనీ, ''యువా హూల్ — ఉత్తరం రాస్తావుట్రా వెధవా ? - అని వాని తెంపకాయ కొడదామని అనుకుంటి ఆను. ఆమె అనుకున్నంత వెకిలిగా ఆతను వెకిలిగానే ప్రవర్తించలే దతను. సరే — మర్యాదగా ప్రవర్తిస్తూన్నా ఆతణ్ణి మర్యాదగానే ఆదరించా లనుకుంటి ఆను.

(ఇంకా వుంది)

రథము యొక్క రెండు చక్రాలు.

వైజ్ఞానిక ప్రగతి రథము పారంపర్యము మరియు నవీన పరిశోధన అనే రెండు చక్రాలపై పరుగిడుతుంది.

ఆయుర్వేద శాస్త్రములో ఇది మంచి పేరు గాంచినది. పాండు వారు క్రొత్త ఆయుర్వేదిక్ ఔషధములను కర్యాలు చేయుటకు, అధునాతన సాంకేతిక సహాయముతో పారంపర్యముగా వచ్చుచున్న ఆయుర్వేదిక మూల సూత్రములకు ఎటువంటి దెబ్బ తగలకుండ స్వయంగా రీసెర్చ్ డిపార్ట్‌మెంట్‌ను ప్రవేశ పెట్టియుంటిరి.

తరక్ సుశమ్ర అనే ఈ ఔషధము పూర్వికుల ద్వారా పారంపర్యముగా ప్రసిద్ధి గాంచదగి ఆయుర్వేదిక ఔషధ ప్రకారంలో అందిస్తున్నారు.

సాండూ ఔషధములు ; శుద్ధత, విశ్వసనీయం మరియు గుణకారతలో గ్యారంటీ గలది.

దత్తాత్రేయ్ క్రిష్ణ సాండు బ్రదర్స్ ప్రైవేట్ లిమిటెడ్ వి. ఎన్. పురావ్ మార్గ్, చెంబూర్, బొంబాయి.

ఆయుర్వేద ఔషధ నిర్మితంలో 73 వ దివ్యమైన సంవత్సరము. హైదరాబాద్ బ్రాంచి 4/8/832, గవర్నర్ గూడ మెజెస్టిక్ రోడ్ DKB 8/73 T